కర్నూలు | నంద్యాల

వార్త

3 జూలై 2025 గురువారం పేజీలు 4

## ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు : మంత్రి టి.జి భరత్

**: బుధవారపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్..**

**కర్నూల్ హాస్పిటల్ జూలై 2 ప్రభాతవార్త :** తమ ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 15వ వార్డు బుధవారపేటలో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఏఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. ఏడాది కాలంలో మీకు ఎమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగారు. అనంతరం మంత్రితో స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు తమకు అందుతున్నాయని బదులిచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకాలు తమకు వర్తించినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వార్డులో పేరుకుపోయిన సమస్యలు కూడా పరిష్కారమయ్యాయని గుర్తుచేశారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి టి.జి భరత్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. వార్డు మొత్తం తిరిగిన తర్వాత చిన్న చిన్న సమస్యలు తమ దృష్టికి తెచ్చారని.. వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు



చెప్పారు. రాయలసీమను అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. అనంతపురం నుండి కర్నూలు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎలా వ్యవహరించాలో తెలుసుకోవాలని వారికి హితవు పలికారు.

## ఎయిర్పోర్ట్ అభివృద్ధికి సహకరించండి..

**: కర్నూలు నుండి విజయవాడ విమాన సర్వీసులను సాధించుకోగలిగాం**

**కర్నూలు జూలై 2 ప్రభాతవార్త ప్రతినిధి :** విమాన సర్వీసు ప్రారంభమవడంతో జిల్లా వాసుల కల నెరవేరింది. ఎంపీ బస్తిపాటి నాగరాజు కర్నూలు ఎయిర్పోర్ట్ ను మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కేంద్ర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. కర్నూలు ఎయిర్పోర్టులో కర్నూలు నుండి విజయవాడ విమాన సర్వీసులను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వర్చువల్ గా ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, బీసి జనార్దన్ రెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు వర్చువల్‌గా రామమోహన్ నాయుడుతో మాట్లాడుతూ కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభం కావడంతో జిల్లా వాసుల కల నెరవేరిందన్నారు.. రాష్ట్రంలో సపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన రోజే ఇక్కడ విమాన సర్వీసులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక సంవత్సరం లోనే ఇది సాధించుకోగలిగామన్నారు.. కర్నూలు ఎయిర్పోర్ట్ ను మరింతగా అభివృద్ధి చేసి విమానాశ్రయం రూపు రేఖలు మార్చడంతో పాటు నైట్ ల్యాండింగ్ సౌకర్యం కూడా కలిపించాలని కేంద్ర మంత్రి ని ఎంపీ నాగరాజు కోరారు.. ఈ కార్యక్రమం లో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పాణ్యం ఎంఎల్ఏ గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.



# శవాన్ని తొక్కుకుంటూ వెళ్లిన నువ్వు.. ఒక నాయకుడివా..!?



**- జగన్‌మోహన్‌రెడ్డిపై మండిపడ్డ మంత్రి బిసి.జనార్దనరెడ్డి**

**నంద్యాల, జూలై 2, ప్రభాతవార్త ప్రతినిధి :** శవాన్ని తొక్కుకుంటూ వెళ్లిన నువ్వు ఒక రాజకీయనాయకుడివా అని రాష్ట్రరోడ్లుభవనాలు పెట్టుబడులు మౌలికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగనమోహన్‌రెడ్డిపై మండిపడ్డారు. బనగానపల్లె నియోజకవర్గంలోని గుల్లదుర్తిలో బుధవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి బిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో బిసి.జనార్దనరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలుంటాయని, తర్వాత అభివృద్ధి ఉంటుందన్నారు. గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలు లేకుండ అభివృద్ధి బాటలో నడిపించడం తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైసిపి నేతలు కేవలం రౌడీయిజం, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మంచితనంతో వెళితే, నేడు రౌడీలను పరామర్శించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి వెళ్తున్నారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి మంచి కార్యక్రమాలు చేస్తే అధికారపక్షంగా హర్షిస్తామన్నారు. ప్రజలు ప్రతిపక్ష హోదా



ఇవ్వకపోతే అసెంబ్లీరాకుండ అప్రజ స్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. చంద్రబాబు గురించి, కూటమి ప్రభుత్వం గురించి మాటా ్లడే అర్హత జగన్‌మోహన్‌రెడ్డికి లేదన్నారు. ప్రజల కోసం తెలుగుదేశం ప్రభుత ్వం మంచి పరిపాలన అందిస్తుంటే విధ్వంసం సృష్టించడానికి వైకాపా వారు ప్రయత్నిస్తున్నారన్నారు. అరాచకశక్తులను ఎలా ఎదుర్కోవాలో, అద్దుకోవాలో అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలుసన్నారు.మళ్లీ పాద యాత్ర పేరుతో పగటి కలలు కంటున్నారని, వైకాపా వారిని నమ్మి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్దంగా లేరని స్పష్టం చేశారు.

అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా పెన్షన్‌ను రూ.3నుంచి4వేలకు పెంచి 63లక్షల మందికి ఇంటింటికి వెళ్లి ఒకటో తారీఖున అందజేస్తున్నదన్నారు. వికలాంగులకు రూ.6వేలు, దయాలసిస్ పేషంట్లకు రూ.15వేలు ఇస్తున్నామన్నారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గమే కాదని రాష్ట్రవ్యాప్తంగా అన్ని రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని, ఆగస్టు 15నుంచి ఉచితబస్సు అమలవుతుందన్నారు. వచ్చే వారంలో అన్నదాతసుఖీభవ అమలవుతుందన్నారు. 16వేల డిఎస్‌సి పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు అండగా నిలిచామన్నారు. వైకాపా వారు గతంలో చేసిన అభివృద్ధిని గురించి చర్చించేందుకు ఎక్కడికి రావడానికైనా వెనుకాడమని స్పష్టం చేశారు. 151సీట్లు వస్తే 11సీట్లకు వచ్చేలా అత్యంతదారుణంగా ఐదేళ్లపాలన సాగిందన్నారు. యువమంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. 2019లో నాకు మద్దతుగా లేకపోయినా, 2024లో వాస్తవాలను తెలుసుకుని గుల్లదుర్తి గ్రామస్తులు తనకు మద్దతుగా నిలిచారన్నారు. ల్యాండ్‌టైటిలింగ్ యాక్టును రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కలి ్పంచామన్నారు. స్కూల్ పిల్లల బ్యాగులు, తినే గుడ్లపై...

• వివరాలు 2లో

## దారుణ హత్య ..!

**: కత్రలతో దాడి.. అనంతరం మృతి**



**కర్నూలు జూలై 2 ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు నగర శివారులోని సూదిరెడ్డి పల్లె లో హన్నిన్న రాత్రి సూదిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కురువ శేషన్నాను అదే గ్రామానికి చెందిన వ్యక్తులు హత్య చేసిన వైనంఇంట్లో ఉన్న నిద్రిస్తున్న వ్యక్తి ఇంట్లో వెళ్లి మరి కొడవళ్లు మరియు కత్రలతో దాడి అనంతరం మృతి చెందిన వ్యక్తి కాలు కట్ చేసి బైక్ పై తీసుకువెళ్లి తాలూకా పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన ముద్దాయిలు హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందిబాధితుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కర్నూలు తాలూకా పోలీసులు

## తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం

**కర్నూలు జూలై 2 ప్రభాతవార్త ప్రతినిధి :** జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు కాగా.. ప్రస్తుతం 1625.20 అడుగుల మేర నీరు ఉందని అధికారులు తెలిపారు. జలాశయంలోకి ఇంట్లో 29. 645 క్యూసెక్కులు వస్తుండగా.. 1701 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయంలో పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 105.788 టీఎంసీలు. ప్రస్తుతం 77.144 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు





## నోటికి క్యాన్సర్..

# ప్రాణానికి ఏది ఆన్సర్..!

- గుట్టుగా ప్రాణం తీసే గుట్కా..
- సరదాగా మొదలై..చివరకు ప్రాణాంతకమై..
- పచ్చని జీవితాలు 'గుట్కా'యా స్వాహా..
- యువతకు ఫ్యాషన్‌గా మారిన వైనం..
- ప్రభుత్వం నిషేదించినా యదేచ్చగా విక్రయాలు..
- పట్టించుకోని అధికారులు..

**"యువకులు సరదా కోసం నమిలే పదార్థం 'గుట్కా'..ఆ సరదా కాస్తా వ్యసనంగా మారి నేడు సరాసరి జీవితాన్నే నమిలేస్తోంది..ఎందరో భయాంకర వ్యాదుల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయినా తినే వారు తింటునే ఉన్నారు. దీంతో పచ్చని జీవితాలు 'గుట్కా'యా స్వాహ అవుతున్నాయి.. అంతేకాక నోటి క్యాన్సర్‌కు కారకంగా ఉన్న ఈ గుట్కాను ప్రభుత్వం నిషేదించినా యదేచ్చగా విక్రయాలు కొనసాగుతున్నప్పటికి అధికారులు నిమ్మకుండి పోవడం విశేషం"..**



**కోసిగి, జూలై 2, ప్రభాతవార్త :** మూడు వేళ్ల వెడల్పున్న తళుకు కాగితం ప్యాకెట్లు ఏ కిల్లి కొట్లో చూసినా, దుకాణాల్లో చూసినా దర్శనమిస్తుంటాయి..పల్లె, పట్నం లేకుండా అన్ని ప్రదేశాలకు వ్యాపించింది. దీన్ని తీసుకెళ్లడం తేలిక..ఇందులో వక్క, పచ్చివక్క, సున్నం, పొగాకు తదితర పదార్థములుంటాయి ..దీని మూలంగా అనేక రకాల క్యాన్సర్లు వసా ్తయని వైద్యులు చెపుతున్నప్పటికి పెడచెవిన పెడుతున్నారు. రోడ్డు పక్కన ఏ కొట్టు దగ్గరైనా సరే కాసేపు నిలబడితే చాలు చిన్న పిల్లలు సైతం వచ్చేసి ఛాంపియన్ గుట్కా ఇవ్వండి అంటూ అడుగుతుంటారు. కూలి పని చేసుకునే వారు సైతం పని మధ్యలో వచ్చి రెండు పాన్ పరాగ్‌లు ఇవ్వు అంటూ రోగాలను కొని తెచ్చుకుంటున్నారు.

**ప్రాణానికి ముప్పు:** ఏళ్ల తరబడి దీనిని తినటం వల్ల బుగ్గలు, నాలుక బండబారి పోతాయి.. నోటి లోపల పొరల్లో ఫైబ్రోసిస్ అనే వ్యాధి వచ్చి తిష్ట వేస్తోందని, సాదరణ వ్యక్తులకు క్యాన్సర్ సోకే అవకాశం కన్నా ఫైబ్రోసిస్ వ్యాధి గ్రస్తులకు క్యాన్సర్ వచ్చే....

• వివరాలు 2లో

# శ్రీశైలం రిటైర్డ్ ఈఓకు విజిలేన్స్‌శాఖ.. నోటిసులు జారి..!?



**శ్రీశైలంప్రాజెక్టు, జులై02,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో గతంలో ఈఓగా విధులు నిర్వర్తించిన రిటైర్డ్ ఈఓకు కర్నూలు జిల్లా రిజనల్ విజిలేన్స్ ఎనోఫోర్స్‌మొంట్ కార్యలయం నుండి నోటిసులు జారి చేసినట్లు..? విశ్వసనీయ సమాచారం.గతంలో క్షేత్రంలో శ్రీశైలం ఇంజనీరింగ్‌శాఖలో జరిగిన పనుల నాణ్యత లోపాలు, అవకతవకలు,పనుల మార్పులపై పిర్యాదులు అందడంతో విజిలేన్స్ అధికారులు శ్రీశైలంకు చేరుకోని పలుమార్లు జరిగిన పనుల నాణ్యతపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈక్రమంలోనే పనులకు సంబందించి షాంపిల్స్‌ను కూడా వెంట తీసుకోనిపోయి నాణ్యతల నిర్ధారణ పరిక్షలకు ల్యాబుకు కూడా షాంపిల్స్‌ను పంపినట్లు తెలిసింది.క్షేత్రంలో జరిగిన పనులపై సంబందిత ఇంజనీరింగుశాఖలో పనిచేసిన కొందరు ఇంజినీర్లను కూడా వివరాలు అడిగితెలుసుకున్నట్లు సమాచారం.అదే విధంగా పనులకు సంబందించి రికార్డులను కూడా తెప్పించుకోని ఆరా తీయడం జరిగింది.పనుల నాణ్యతలో సరిగా సంబందిత ఇంజనీర్లు పర్యవేక్షించలేదన్న పలు ఆరోపణలపై వాస్తవాలను రాబట్టే ప్రయత్నం విజిలేన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు చేసినట్లు శ్రీశైలం ఇంజనీరింగుశాఖలో గుసగుసలు వినబడుచున్నాయి.ఆరోపణలు,పిర్యాదుల మేరకు విజిలేన్స్ ఎన్‌ఫోర్స్‌మొంట్ అధికారులు మరింత లోతుగా ఆధ్యయనం అనంతరం తదుపరి చర్యలకు రంగం సిద్దం అవుతునట్లు తెలిసింది.శ్రీశైలం ఇంజనీరింగ్‌శాఖలో పనిచేసే కొందరు ఇంజనీర్లు పనులు చేసిన గుత్తేదారులకు వతా ్తసు పలికి ఉన్నాతాదికారుల అనుమతులు లేకుడా పనుల మారు ్ప,నాణ్యతలు,బిల్లుల చెల్లింపుల్లో అత్యుతా ్సహం చూపించారన్నా విమర్శలు కూడా లేకపోలేదు.జవాబు దారిగా వ్యవహరించాల్సి న అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అదికాస్తా విజిలేన్స్ ఎనోఫోర్స్‌మెంటుశాఖకు పిర్యాదులు అందేవరకు సాగిందని క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.ఇంజనీరింగుశాఖ అధికారులు చేసిన పనులపై వచ్చిన ఆరోపణలపై విజిలేన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటుశాఖ విచారణ వేగవంతం చేస్తునట్లు తెలుస్తుంది.ఈ విచారణలో,ఆరోపణలలో ఎంత మంది ఇంజనీర్లు తమ చిత్తశుద్దిని చాటుకుంటారో అన్నది కూడా చర ్చనీయాంశంగా మారింది.ఈ విచారణలో బాగంగానే రిటైర్ ్డ ఈఓతో పాటు మరి కొంత మంది ఇంజనీర్లుకు కూడా విచారణకు హజరుకావాలని నోటిసులు జారిచేసినట్లు విశ్వసనీయ సమాచారం.అయితే విజిలేన్స్‌శాఖ వారు ఇచ్చిన నోటిసులపై ఎంత మంది ఇంజనీర్లు స్పందించారు అన్న విషయం కూడా ప్రశ్నర్ధాకంగా ఉంది.ఈ విజిలేన్స్ అధికారుల క్షేత్రస్థాయి విచారణ,చిట్ట చివర నివేదిక అనేది తెలా ్చటానికి ఇంక సమయం పదుతుందా...?లేక నివేదికలు సిద్దం చేసి చర్యలకు ఉపక్రమిస్తే శ్రీశైలం ఇంజనీరింగుశాఖ విభాగం కొందరు ఇంజనీర్లపై ఎటువంటి ప్రభావం ఉంటుందోనన్న గుబులు అయితే మొదలైనట్లు తెలుస్తుంది.

## చెరువును తలపిస్తున్న ఆర్టీసీ బస్టాండు...

**- అకాల వర్షం ధాటికి బస్టాండులోకి చేరిన వర్షపు నీరు**

**- ఇబ్బందులు పడిన ప్రయాణికులు**

**కౌతాళం, జులై02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో బుధవారం కురిసిన అకాల వర్షానికి వర ్షపునీటితో ఆర్టీసీ బస్టాండు తడిచి ముద్దయ్యింది. బస్టాండు ప్రాంతలోకి వర్షపునీరు భారీగా చేరడంతో బస్టాండు చెరువులా తలపించింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు మారినా, ప్రజాప్రతినిధులు మారినా బస్టాండును అభివృద్ధి చేసే వారే లేరని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండు ప్రాంతంలో చేరిన వర్షపునీటిని మళ్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## ఆ గ్రామ నాయకుడితో.. అన్ని సమస్యలే..!

- ఇంటింటా సుపరిపాలన కార్యక్రమం
- సమస్యలతో పలకరించిన మిట్టా సోమాపురం
- సమస్యదారులను బుజ్జగిస్తున్న ఎమ్మెల్యే బివి

2లో



## వైసిపి రౌడీ రాజకీయాలు చేస్తే సహించం..

**- సి.యం. చంద్రబాబు అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట : ఎం.పి. డా.బైరెడ్డి శబరి**

**నందికొట్కూరు,జులై 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి రౌడీ రాజకీయాలు చేస్తే సహించమని, సి.ఎం.చంద్రబాబు అభివృద్ధికి, సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారని నంద్యాల పార్మెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని దామగట్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎం.పి.నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు గత ఐదేళ్ళ పాలనలో ప్రజలకు ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోలేని దుస్థితిలో వైసిపి నాయకులలు ఉన్నారని, వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి రౌడీ రాజకీయాలు మా ప్రభుత్వంలో చెల్లవని ,చెత్త రాజకీయాలు చేస్తే ప్రజలలు నమ్మే స్థితిలో లేరని సి.ఎం.చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. సి.ఎం.బాబు పాలనకు రాష్ట్ర ప్రజలందరి మద్దతు ఉందన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా మూడు సిలెండర్లు, పెంచిన పెన్సన్ల 1వ తేదీన ఇవ్వడం, తల్లికి వందనం ఇచ్చామని, రాష్ట్రంలో శాంతిభద్రతల్లో రాజీలేదన్నారు. ఎం.పి. బైరెడ్డి శబరికి గ్రామంలో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్, కాకరవాడ చిన్న వెంకటస్వామి, టిడిపి నాయకులు నాగేశ్వర్‌రావు, పోతుల రఘురామిరెడ్డి, చాంద్‌బాష, మాజీ సర్పంచ్ క్రిష్ణ, మురళీరెడ్డిచ మొల్ల ఉశేన్‌మియ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## సిద్దాపురం చెరువు అప్రోచ్ కెనాల్ పనులు పూర్తి

**: రైతన్నల శ్రేయస్సు కోసం పాటుపడే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం**

**: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో చెరువుల అభివృద్ధి**



2లో

**ఆత్మకూరు జులై 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతన్నలకు సాగునీరు అందించేందుకు చెరువుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది ఈ నేపథ్యంలోని శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలో సిద్దాపురం చెరువు రెండు కాల్లకు...

వార్త

న్యూస్ కంట్రీబ్యూటర్లు కావలెను

జర్నలిజం పట్ల ఆసక్తి కలిగి ఇంటర్మీడియట్ కనీస విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి క్రింది ప్రాంతాల్లో న్యూస్ కంట్రీబ్యూటర్లు (విలేకరులు) గా పని చేయుటకు దరఖాస్తులు కోరడమైనది.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన ప్రాంతాలు

• కల్లూరు • కలెక్టరేట్ • కర్నూలు రూరల్ • జిల్లా పరిషత్ • సి క్యాంపు • ఓర్వకల్

ఆసక్తి గలవారు మా కార్యాలయంలో ఈనెల 5 వ తేదీ శనివారం జరిగే ఇంటర్వ్యూకు హాజరు కాగలరు

పూర్తి వివరములకు సంప్రదించాల్సిన నెం : 9848387561

Birla Compound, ICON Shope Complex Shop No : 7,Kurnool - 518002

# సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో జగన్ అరాచకాలను ఎండగట్టాలి..!

**: టి.డి.పి. ప్రధానకార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్**

**కర్నూల్ హాస్పిటల్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలుగుదేశం, బి.జె.పి, జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత వై.యస్. జగన్మోహన్రెడ్డికి మతిభ్రమించి రాష్ట్రంలో అరాచక శక్తులను ఉసిగొల్పి, అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నాలు మోదలుపెట్టారనీ, ప్రస్తుతం జరుగుతున్న సుపరిపాలనకు తొలిఅడుగు తెలుగుదేశంపార్టీ శ్రేణులు నిర్వహిస్తున్న ఇంటింటికి కార్యక్రమంలో అరాచకాలను ప్రజలకు తెలియజెప్పాలనీ పార్టీ జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ పిలుపునిచ్చారు. రోజు జిల్లా పార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పార్టీలు గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను ఇప్పటికే 80 పూర్తిగా అమలు చేయడం జరిగిందనీ మిగిలిన వాటిని కూడా త్వరలోనే అమలు చేయను న్నామనీ, నారా చంద్రబాబునాయుడు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడమేకాక వై.యస్. జగన్రెడ్డి చేస్తున్నటువంటి అసత్య ప్రచారాన్ని, వారు గత సంవత్సర కాలంగా



కొనసాగించిన ఆరాచకాలను ప్రజలకు వివరించాలనీ సూచించారు. ఇప్పటి వరకు జగన్రెడ్డి ఎన్నో యాత్రలు చేశారు. తండ్రి మరణంతో ఓదార్పు యాత్ర అన్నారు. జైలు యాత్ర చేశారనీ, అధికారం కోల్పోగానే జైలులో ఉన్న అరాచక శక్తులను జైలుకెళ్లి ఓదార్పే యాత్ర, మరలా ఏదో యాత్ర చేస్తానంటున్నారనీ. ఇప్పుడు యాత్ర చేసి రపా రపా నరుకమనీ యువతను ఉ సిగొలుపతారా అని ప్రశ్నించారు.

ఇప్పటి వరకు ఎంతో మంది యస్.సి. యస్.టి. బి.సి., మైనార్టీ వర్గాల వారిని ఎలాంటి పదవులు పొందకుండా దూరం చేసిన జగన్ ఇప్పుడు యువతకు ఫోన్ ద్వారా రెచ్చిపొండి అంటూ, గన్లా మారాలంటున్నాడంటే దాని అర్థం ఈ వర్గాల వారిని ఎదోరకంగా కేసులలో ఇరిగించి అన్నివిధాలు జైలుకెల్లేలా ప్రయత్నం చేస్తు న్నారనీ, హయాంలో పదవులు ఇవ్వకుండా, ఎలాంటి అభివృద్ధిలోకి రాకుండా చేశారనీ, తిరిగి జగన్ అదే కుట్రచేస్తున్నారనీ తెలియజేశారు. నారా చంద్రబాబునాయుడు చలువతో ఎంతో మంది విద్యార్థులు దేశ విదేశాలలో ఉంటూ అభివృద్ధిలోకి వస్తే జగన్ మాత్రం బి.టెక్, యం.టెక్, డిగ్రీలు చదివిన వారిని వైన్షాపులకు పరిమితం చేసిన ఘణత ఉ ఒదనీ, అలాగే వాలంటరీలుగా ఉపయోగించుకొని రూ. 5వేలు ఇచ్చి ఎలాంటి ఎదుగుబొదుగు లేకుండా వారిచేత నానా చాకిరి చేయించారనీ తెలియచేశారు. అలాంటి వారు తిరిగి రాష్ట్రంలో యువతను గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తుపదార్థాలకు బానిసులుగా మార్చడం తప్ప వారు ఏమి చేయబోరన్న విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా ఇంటింటికి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో వివరించాలనీ కోరుచున్నాను.

## ప్రతి ఒక రైతు బీమా ఇన్సరెన్స్ చేసుకోవాలి : ఏఓ




**ఎమ్మిగనూరు, జూలై 02 ,ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్లో పంటలు వేసిన ప్రతి ఒక రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా మరియు వాతావరణ ఆధారిత భీమా ఇన్సూరెన్స్ చేయించుకోవాల్ని మండల వ్యవసాయ అధికారి శివశంకర్. మంగళ వారం ఎమ్మిగనూరు మండలం పరధిలోని చెన్న పురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిచారు. ముఖ్యంగా రైతులకు వ్యవసాయ సలహాలు సూచనలు అందజేయడంతో పాటు ఈ ఖరీఫ్ సీజన్లో పంటలు వేసిన ప్రతి రైతు కూడా ఇన్సూరెన్స్ చేయించుకోవాలి ఈనెల జూలై 15 న పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవడానికి చివరి తేది కావునా ప్రతి ఒక్కరు చేసుకోవాలన్నారు. కర్నూలు జిల్లాలో పంటలుకు ప్రత్తి పంటకు ఎకరాకు రూ 2000/ వేరుశనగ రూ 560/ వరి పంటకు రూ 80/,రెడ్ చిల్లి రూ 360/వస్తుంది, ఉల్లి రూ 90/కాబట్టి రైతులందరూ కచ్చితంగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ముఖ్యంగా రైతులకు అతివృష్టి అనావృష్టి వర్షాలు అధికమైన కానీ లేదంటే వర్షాలు లేకపోయినా కానీ పంటలు దిగుబడి ఆధారంగా గ్రామాల యూనిట్ ఆధారంగా ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఉంటుంది ఈ కార్యక్రమంలో ఏఈఓలు నరసింహుడు,వినోద్ వీఏఏ మనోహర్ రాజు, ఏఈవోలు వెంకటేశ్వర్లు. రైతులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన రైతులు సంబంధిత పత్రాలు అందజేయాలి -ఆర్డీఓ

**పాములపాడు రూరల్, జూలై 2, ప్రభాతవార్త:** జాతీయ రహదారిలో అదనంగా భూములు కోల్పోయిన రైతులు వారికి సంబంధించిన పత్రాలను తహశీల్దార్ కార్యాలయంలో అంద జేయాలని ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి తెలిపారు. బుధవారం పాములపాడు తహశీల్దార్ కార్యాలయంలో భూములు కోల్పోయిన రైతుల



క్లైమ్స్‌ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 340-సి జాతీయ రహదారికి అదనంగా పాములపాడు మండలం జూటూరు గ్రామం వద్ద 3.85 ఎకరాల భూములు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ 3.85 సెంట్లలో దాదాపు 30 వరకు రైతులు 5 నుండి 10 సెంట్ల చొప్పున భూములు కోల్పోయారని తెలిపారు. వీరందరు సంబంధిత పాస్‌పుస్తకాలు, అధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్స్, జిరాక్స్ పత్రాలు తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సుభద్రమ్మ, మండల సర్వేర్ భాస్కర్‌లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**- టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన బాధితులు**

**మంత్రాలయం, జూలై02, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి బాధితా కుటుంబాలకు బుధవారం పంపిణీ చేశారు. వివరాల మేరకు.. కౌతాళం మండలం నదిచాగి గ్రామానికి చెందిన మల్లికార్జున గౌడ్ కుమార్తె అయిన కవిత లివర్ ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించడంతో బాధితులు



రాఘవేంద్రరెడ్డిని సంప్రదించారు.వెంటనే టీడీపీ ఇన్‌చార్జి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం రూ.3 లక్షలు ఫండ్‌ను మంజూరు చేసిందన్నారు. బాధితా కుటుంబ స్యులు టీడీపీ ఇన్‌చార్జికి ధన్యవాదాలు తెలియజేశారు. నాయకులు పక్కిరయ్య, చంద్రశేఖర్‌గౌడ్, వలిబాషా పాల్గొన్నారు.

## తప్పిపోయిన మహిళ ఆచూకీ లభ్యం

**- రాయచూరు పోలీసులకు అప్పగింత**

**మంత్రాలయం, జూలై02, ప్రభాతవార్త;** కర్ణాటక రాష్ట్రం రాయచూరు పట్టణానికి చెందిన తప్పిపోయిన మహిళ ఆచూకీ మంత్రాలయం లభ్యమైనట్లు మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ బుధవారం విలేకరులకు తెలిపారు. రాయచూరు పట్టణానికి చెందిన శివమ్మ అనే మహిళ తన భర్త పెట్టే వేధింపులు భరించలేక గత మూడు



రోజుల క్రితం ఇంటి నుంచి వచ్చినట్లు తెలిపారు. మహిళ కుటుంబ సభ్యులు రాయచూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశరు. రాయచూరు పోలీసులు మంత్రాలయం పోలీసుకలు సమాచారం ఇచ్చి మహిళ మంత్రాలయంలో ఉన్నట్లు సమాచారం ఉందని, ఆచూకీ తెలపాలని రాయచూరు పోలీసులు కోరారన్నారు. వెంటనే మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టడంతో మహిళ ఆచూకీ లభ్యమయ్యిందన్నారు. మంత్రాలయం పోలీసులు మహిళను రాయచూరు పోలీసులకు క్షేమంగా అప్పగించారు.

## ఆలూరు ఎమ్మెల్యే ని కలిసిన సిడిపిఓ

**చిప్పగిరి, జూలై, 02, ప్రభాతవార్త:** ఇటీవల ఆలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారినిగా బాధ్యతలు తీసుకున్న సిడిపిఓ నరసమ్మ బుధవారం సాయంత్రం చిప్పగిరిలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని ఆయన నివాస గృహంలో కలిసి శాలువా పూలదండతో సత్కరించి సన్మానించారు. ఈ



సందర్భంగా సిడిపిఓ నర్సమ్మ మాట్లాడుతూ, ఆలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మండలాల్లో చిన్నపిల్లలకు ప్రభుత్వం సరఫరా చేసే పాలు గుడ్లు తదితర వస్తువులను సక్రమంగా పంపిణీ చేసి, పిల్లల అభివృద్ధికి ఎదుగుదలకు, చదువులో అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొంది. దీంతో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో బాల్య దశ నుండే పిల్లలు విద్యాబుద్ధులతో పాటు చదువులలో రాణించేందుకు తోడ్పాటునందించేది అంగన్వాడీ కేంద్రాలే అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి సెంటర్లో సక్రమంగా విధులు నిర్వహించే విధంగా పై అధికారులు చర్యలు తీసుకొని అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఐసిడిఎస్ అధికారులను కోరారు. సిడిపిఓ వెంట సూపర్వైజర్లు పద్మావతి, చిప్పగిరి మండలం సూపర్వైజర్ ఈరమ్మ, పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు

**- ఎస్ఐ శివాంజల్**

**మంత్రాలయం, జూలై02, ప్రభాతవార్త;** విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్‌టీజింగ్ జోలికి వెళ్లవద్దన్నారు. విద్యార్థులను ర్యాగింగ్‌కు పాల్పడం చాలా నేరమన్నారు. విద్యార్థులు కేవలం చదువుపైనే ధ్యాస ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.



## గుండ్లకొండ వద్ద సబ్ కెనాల్‌ను ఏర్పాటు చేయాలి

**- తహసీల్దార్‌కు విన్నవించిన సీపీఐ నాయకులు**

**దేవనకొండ, జూలై02, ప్రభాతవార్త;** హంద్రీనీవా ప్రధాన కాలువకు గుండ్లకొండ వద్ద సబ్ కెనాల్ ఏర్పాటు చేసి మండలంలోని గ్రామాలకు సాగునీటిని అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి, సీపీఐ మండల కార్యదర్శి నరసారావులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్‌ను



కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గుండ్లకొండ, కె.వెంకటాపురం, మాదాపురం, గుడిమిరాళ్ల, బంటుపల్లి, బండపల్లి, బేతపల్లి, చెల్లెలచెలిమల, పి.కోటకొండ మీదుగా మాచాపురం చెరువకు నీరు మళ్లించాలన్నారు. మండలంలో రైతులకు సాగునీటిని అందించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బజారి, కోమేష్, ఆంజనేయులు, భాస్కర్, వీరాంజనేయులు, సుబ్బయ్యశెట్టి, మహేష్ పాల్గొన్నారు.

## యూత్ ఫర్ సోషల్ ఇన్‌ఫ్యాక్ట్‌పై అవగాహన కార్యక్రమం

**బనగానపల్లె, జూలై 2, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ లలిత ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం యూత్ ఫర్ సోషల్ ఇన్‌ఫ్యాక్ట్ అనే అంశంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ ఈకార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక



అలోచనలు, నూతన అవిష్కరణపై అవగాహన మరియు స ్వయం ఉపాధి అవకాశాలపై దృష్టిపెట్టడం జరిగిందన్నారు. అలాగే నూతన అలోచనలు ఎలా అభివృద్ధి చేయాలో అవి పారిశ్రామికంగా ఎలా ఉపయోగపడతాయో ఒక స్టార్‌టప్‌ను ఎలా ప్రారంభించాలో పలు ముఖ్యమైన అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరిశోధన, అవిష్కరణ మరియు యంట్రప్రెన్యూర్‌షిప్ అనే మూడు ముఖ్యమైన మార్గాలో మంచి మార్గదర్శకతను అందించిదని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల యూత్ ఫర్ సోషల్ ఇన్‌ఫ్యాక్ట్ సమన్వయకర్తలు డా.ఎస్ మహమ్మద్ గౌస్, ఉమా మహేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు డా.సూర్యనారాయణరెడ్డి, డా.సుధాకర్‌రెడ్డి, కౌసల్యాదేవి, డా.బడేసాహేబ్, నీతమ్మ, డా.రామకృష్ణ, డా.నాగరాజారెడ్డి, శ్రీరామన్న, వరలక్ష్మీ, రవికుమార్, చంద్రకళ, ఆంజనేయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలి

**: జూలై 4లోపు సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం**

**ఆత్మకూరు, జూలై02,ప్రభాతవార్త:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలని, సమ్మెలు, ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఎపి మున్సిపల్ వర్కర్స్, ఫేడరేషన్ నాయకులు నాగన్న, పెద్ద నాగరాజులు అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్



కార్యాలయం ఎదుట ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులు నిరంతరం ప్రజలకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పిస్తూ ఎటువంటి అంతరాయం లేకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. గతంలో సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం కార్మికులు జీతాలు పెంచుతామని చెప్పి నేటి వరకు అమలు చేయడం లేదన్నారు. జూలై4లోపు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తిమ్మయ్య, చిన్న నాగరాజు, అశోక్, ఖాదర్, నబికాన్, జయన్న, గొడుగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణయ్య శెట్టి సేవలు క్లస్టర్ యూనివర్శిటికి ఎంతో అవసరం



**కర్నూలు విద్య, జూలై 2, ప్రభాతవార్త:** బాలకృష్ణయ్య శెట్టి సేవలు క్లస్టర్ యూనివర్శిటికి ఎంతో అవసరమని క్లస్టర్ విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్ ్శిటి సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాలలో స్టాఫ్‌క్లబ్ ఆధ్వర్యంలో వాణిజ్య విభాగ అధ్యాపకుడు సిల ్వర్‌జూబ్లి కళాశాల కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఆర్ బాలకృష్ణయ్య శెట్టి పదవి విరమణ సన్మానసభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షుడు డా.జి శ్రీనివాసులు అధ్యక్షత వహించి కళాశాల కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్‌గా ఆయన చేసినసేవలను కొనియాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. బి ఆర్ ప్రసాద్‌రెడ్డి బాలకృష్ణయ్య శెట్టి గొప్పతనాన్ని గురించి తెలియజేశారు. ఎగ్జామినేషన్ బ్రాంచ్ సభ్యులు డాక్టర్ ఓబులేసు, బాలకృష్ణయ్యశెట్టి మంచి స్వభావాన్ని గురించి తెలిపారు. డీన్ నాగరాజు శెట్టి తదితర అధ్యాపకులు ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు విశిష్ట అతిథులు పాల్గొని డాక్టర్ బాలకృష్ణయ్య శెట్టి భవిష్యత్తు జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.

## వైసిపి యువజన విభాగ కార్యదర్శి మసాలా ప్రకాష్‌కు సన్మానం

**ఆస్పరి,జూలై 2,ప్రభాతవార్త:** వైయస్సార్సీపి కర్నూలు జిల్లా యువజన విభాగ కార్యదర్శిగా మసాల ప్రకాష్ ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో అంబేద్కర్ సర్కిల్ నందు వైకాపా కర్నూలు జిల్లా విభాగ కార్యదర్శిగా నియమించినందుకు వైయస్సార్సీపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసె మహానంది,ప్రకాష్ తిమ్మప్పల ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ఆదేశాల మేరకు అనునిత్యం పేద బడుగుల బలహీన వర్గాల యూత్ విద్యార్థుల పక్షాన నిలబడుతూ నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిఏడాది కావస్తున్నన్న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని ఇంత వరకు ఒక్క పోష్టు కూడా భర్తీ చేయలేదని ఆరోపించారు.నిరుద్యోగ భృతి సూపర్ సిక్స్ పథకాలు సరిగా ప్రజలకు అందడంలేదన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని, అనంతరం మసాలా ప్రకాష్ మాట్లోడుతు తనపై నమ్మకం ఉంచి కర్నూలు జిల్లా యువత విభాగం కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు మాజీ సి.యం.వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షికి కృతజ్ఞతలు తెలుపుతు పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చాపల మహానంది,వడ్డే వెంకటేశ్వర్లు,మణికంఠ, వీరేష్, హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం సేవించిన వ్యక్తి మృతి

**దేవనకొండ, జూలై02, ప్రభాతవార్త;** అతిగా మద్యం సేవించిన ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం మండలకేంద్రమైన దేవనకొండలోని వారాహి వైన్ షాపు సమీపంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పత్తికొండ మండం కోతిరాళ్ల గ్రామానికి చెందిన కురువ శివ(29) అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి కూర్చొన్న చోటనే కుప్పకూలి అక్కడికక్కడే మృతిచెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. అతిగా నాసిరకం మద్యం సేవించడం వల్లనే మృతిచెందాడని మండల జెడ్పీటీసీ కిట్టు ఆరోపించారు. ఈ విషయంపై వారాహి వైన్స్ నిర్వాహకులను ప్రశ్నించగా మా వైన్‌షాపులో మృతుడు మద్యం తీసుకోలేదని, ఎక్కడి నుండో తాగి వచ్చి వైన్ షాపు సమీపంలో మృతి చెందినట్లు తెలిపారు.

## శవాన్ని తొక్కుకుంటూ వెళ్లిన నువ్వు.. ఒక నాయకుడివా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** కూడ జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్ అంటించారంటే పబ్లిసిటి పిచ్చి ఎంత ఉందోఅర్థం చేసుకోవచ్చునన్నారు. నేడు స్టిక్కర్ పాలన లేదన్నారు. గతంలో పరిశ్రమలు పారిపోతే ప్రస్తుతం రాష్ట్రానికి పరుగెత్తి వస్తున్నాయన్నారు. సిబిఎన్ బ్రాండు పేరుతో రాష్ట్రానికి 11లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాగా సుమారు 6లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వనున్నామన్నారు. చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నారు. వైఎస్.జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులను ప్రక్కన పెడితే ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం చేయడంతో పాటు నదుల అనుసంధానానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏడాది కాలంలో గుల్లదుర్తి గ్రామంలో అభివృద్ధికి సంబంధించి మంత్రి బిసి వివరిస్తూ రూ.20లక్షలతో అంతర్గత సిమెంటురోడ్డు నిర్మాణంతో పాటు రూ.40లక్షలతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.20లక్షలతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటుతో గ్రామస్తుల కల నెరవేరింద న్నారు, ఎన్నికల సమయంలో గుల్లదుర్తి గ్రామానికి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నానన్నారు. తాను ఏగ్రామం వెళ్లినా నాయకుల మద్దతు విషయం తెలియదని ఆడపడచులు మా త్రం తన వెంటనే ఉన్నారన్నారు. వారి దీవెనలే తన ఉన్నతికి కారణమని మం త్రి బిసి.అభిప్రాయపడ్డారు.

## ఆ గ్రామ నాయకుడితో అన్ని సమస్యలే

**నందవరం, జూలై 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఇంటింటా సుపరి పాలన కార్యక్రమానికి ఎమ్మినూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బి వి జయనాగేశ్వర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ముందుగా మండలంలోని గురజాల గ్రామంలో వెలసినటువంటి శ్రీరామలింగేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మిట్టాసోమాపురం గ్రామంలో లింగమయ్యస్వామిని దర్శించుకొని ఇంటింటా సుపరిపాలన కార్యక్రమం చేపట్టారు.గ్రామ సావిడి గుండా తెలుగువీధిలోకి వెళ్లెసరికి స్థానిక ఎమ్మెల్యేకు సమస్యలతో ప్రజలు స్వాగతం పలికారు. ఆ కాలనీలో కనీసం రోడ్డు వ్యవస్థ గానీ, తాగునీటి వ్యవస్థగానీ, డ్రైనేజీ సమస్యలపై పలుమార్లు గ్రామాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం నాయకుడికి విన్నవించుకున్న ఏమాత్రం పట్టించుకొని పాపానపోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత ్సరం అయిన తర్వాత మా గ్రామంలోకి సుపరిపాలన అంటూ బాగోచ్చారని ఎమ్మెల్యేని ప్రశ్నించి ఆ గ్రామంలో ప్రతి సమస్యకు కారణమైనట్టుగా ఎమ్మెల్యే ముందు వారు మండిపడ్డారు. ఇంటింటా ఎదురయ్యే ప్రతిసమస్యకు సమాధానం చెప్పుకోపోగా బుజ్జగిస్తు ముందుకు సాగారు. ఈగ్రామానికి వున్న సమస్యను త్వరగా తీర్చాలని ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ కురువ మల్లయ్య, నందరం సహకార సొసైటి చైర్మన్ జి గోపాల్, మండల టిడిపి అధ్యక్షులు ఖాశీం వలి, చిన్నకొత్తెలి సత్తిరెడ్డి, నందవరం టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు గౌడ్, గురజాల హనుమంతు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నోటికి క్యాన్సర్..ప్రాణానికి ఏది ఆన్సర్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అవకాశాలు నాలుగు వందల రేట్లు ఎక్కువని వైద్యులు తెలియజేస్తున్నారు. పొగాకు లోని కార్బన్ మోనాక్సైడ్ రక్తానికి సరఫరా అయ్యే ఆక్సిజన్ మోతాదును తగ్గిస్తుంది. నోరు పండించే తాంబూలం స్థానాన్ని పాన్ మసాల, గుట్కాలు ఆక్రమిస్తున్నాయి. ఈ గుట్కా బాదితులంతా 35 ఏళ్ల లోపువారే కావడం విశేషం.

**ఎలా అలవాటు అవుతుంది:-**

స్నేహితుల సహవాసం, పార్టీల్లో వక్కపొడి, సిగరేట్లు ఇవ్వడం వలన కొందరు వాటిని అలవాటు చేసుకుంటారు. అలాగే రాత్రి పూట నిద్ర మేలుకోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి పొగతాగడం, జర్దా, పాన్ పరాగ్ వేసుకోవడం అలవాటు చేసుకుంటారు. రాత్రి పూట డ్రైవర్లు ఎక్కువ సేపు మేలుకోవడానికి వక్కలు, జర్దా, పాన్‌పరాగ్‌లు వాడుతుంటారు. ఇలా పెద్దలను చూసి పిల్లలు కూడా మొదలు పెడతారు.

**సన్నిహితులను దరి చేరనీయదు:-**

గుట్కా, పాన్‌పరాగ్, జర్దాలు తినే వారి దగ్గరకు వెళ్లి మాట్లాడేందుకు చాల మంది తటపటాయిస్తారు. ఆఖరికి స్నేహితులు, బంధువులు, కట్టుకున్న వారితో కూడా ఛీత్కారాలకు గురవుతారు. ఆ వాసనను చాలమంది అసహ్యించుకుంటారు. అలాంటి వారిని పెళ్లి చేసుకోవడానికి అమ్మాయిలు ఇష్టపడరు. సరదాగా పాన్, గుట్కాలతో ప్రారంభమయ్యే స్నేహం దురలవాట్లకు బానిసలుగా మార్చివేస్తుంది. దీంతో చిన్న వయస్సులోనే క్యాన్సర్‌కు గురై మరణిస్తుంటారు. అలా పది మందిలో 9 మంది నోటి క్యాన్సర్‌తో మరణిస్తున్నారని వైద్య నివేదికలు చెపుతున్నాయి.

**అమలు కాని నిషేదం:-**

రాష్ట్రంలో గుట్కా, పాన్ మసాలా ఉత్పత్తుల తయ్యారీ, రవాణా, విక్రయాన్ని నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో జిఓ ఎంఎస్ నెం.6ను జారీ చేసింది. వీటి ఉత్పత్తిలో పొగాకు, నికోటిన్ తదితర ప్రమాదకరమైన పదార్థాలున్నాయని, ఇవి ప్రాణహాని కలిగిస్తాయని ఈ జిఓలో పేర్కొంది. వీటి తయ్యారి, రవాణా, విక్రయాలు, నిల్వలపై విదించిన నిషేదాన్ని అమలు చేసే బాధ్యతను ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్, వాణిజ్య పన్నులు, పోలీసు, రవాణా, కార్మిక, పురపాలక పరిపాలన, పంచాయితీ రాజ్‌లకు అప్పగించారు. వీటిని నమలడం వల్ల కలిగే దుష్పలితాలపై విస్తృతంగా ప్రచారం చేసే బాధ్యతను సమాచార, పౌర సంబందాల శాఖకు కెటాయించారు. ఇతర రాష్ట్రాలనుండి ఈ రాష్ట్రంలోకి రాకుండా సరిహద్దుల చెక్‌పోస్టుల వద్ద తనీఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికి పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అన్ని చోట్ల విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. వీటినిషేదాన్ని పకడ్బందిగా అమలు చేయాల్సిన అధికారులు నిద్రమత్తులో జోగుతున్నారు. వీటిని అరికట్టకపోతే ఈశతాబ్దాంతానికి నోటి క్యాన్సర్ రోగుల సంఖ్య తారా స్థాయికి చేరుతుందని వైదులు సూచిస్తున్నారు.

## సిద్దాపురం చెరువు అప్రోచ్ కెనాల్ పనులు పూర్తి..

**(మొదటి పేజీ తరువాయి ) :** సాగునీరు అందించేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో వెలుగోడు రిజర్వాయర్ నుంచి సిద్దాపురం ఎత్తిపోతల పథకం ఫేస్1 వరకు అప్రోచ్ కెనాల్ పనులను చేపట్టారు ఈ పనుల ద్వారా సిద్దాపురం చెరువుకు రబీ సాగుకు ఖరీఫ్ సాగుకు రిజర్వాయర్ నుంచి రైతన్నలకు సాగునీరు పుష్కలంగా అందనున్నాయి జిల్లాలోనే సిద్దాపురం చెరువు పెద్ద చెరువుగా గుర్తింపు రావడం ఈ చెరువుకు అప్రోచ్ కెనాల్, పిల్ల కాలువలు, వివిధ అభివృద్ధి పనులు చేపట్టి దాదాపు 23 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించాలని ఆశయంతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో చెరువు కట్ట భద్రత జంగిల్ క్లియరెన్స్ పంపింగ్ చేసే మోటార్లు స్టేజ్ 1 స్టేజ్ 2 ల దగ్గర విద్యుత్తు తీగల మరమ్మతుల పనులు పూర్తి చేసుకోవడం జరిగింది ఇరిగేషన్ అధికారులతో అప్రోచ్ కెనాల్ పనులు త్వరగా పూర్తి చేయడంతో వెలుగోడు రిజర్వాయర్ లో కృష్ణానది జలాలు నిలువ ఉంటే సిద్దాపురం చెరువుకు సాగు నీరు స్టోరేజీ చేసుకొని ఆత్మకూరు మండల రైతన్నలకు రెండు కారులు పంటలకు తాగునీరు కళకళలాడుతుంది అనే ఆశయంతో ఎన్డీఏ ప్రభుత్వం చెరువులకు అభివృద్ధి పనులు చేపట్టింది.

## వైకాపాలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది

**-పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**

**వెల్దుర్తి, జూలై2,ప్రభాతవార్త:** వైకాపాలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.జిల్లా అనుబంధ సంఘాల్లో వైకాపా రైతు విభాగం జిల్లాకార్యదర్శిగా బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి,ఐటి విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా పత్తికొండ కు చెందిన హరీష్‌రెడ్డి, ఐటి విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన వెల్దుర్తి చక్రపాణిరెడ్డిలు బుధవారం కర్నూలులోని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవిని ఆమె స్వగృహంలో పూలబొకె అందించి మర్యాదపూర ్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఆమె మాట్లాడుతూ పార్టీ పటిష్టకు పాటుపడాలని వారికి సూచించారు.ఏ కష్టమొచ్చిన పార్టీ,తాను అండగా ఉంటానన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలను గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. వెల్దుర్తి మండల సోషల్‌మీడియా విభాగం అధ్యక్షులు మాలిక్‌బాష,వెల్దుర్తి మండల విద్యార్థి విభాగం అధ క్షులు విక్రమసింహారెడ్డి పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**- ఎమ్మెల్యే బుడ్డా**

**వెలుగోడు, జూలై 2, ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కలి ్పస్తుందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.34 లక్షల చెక్కులను నియోజకవర్గానికిచెందిన 32 మంది లబ్దిదారులకు బుధవారం ఆయన స్వగృహం నందు పంపిణి చేశారు. ప్రాణపాయసి ్థతిలో, అనారోగ్యభారిన పడిన నిరుపేదలకు ఈపథకం వరంలాంటిదన్నారు. కార్యకర్తల భద్రత, సంక్షేమం లక్ష్యం ఎమ్మెల్యే బుడ్డా అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు ఆత్మకూరు మండలం కృష్ణాపురం గ్రామానికిటిడిపి కార్యకర్త ఎస్కే ముర్తుజా వలి ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతంతో మృతిచెందాడు. ఈవిషయాన్ని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చంద్రబాబు , నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ప్రమాదభీమాను మంజూరు చేయించి భీమా సొమ్మును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ప్రజా సంక్షేమమే సి.ఎం.చంద్రబాబు లక్ష్యం

**తుగ్గలి,జూలై 2,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని పార్టీ కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేం ద్ర, రాష్ట్రకార్యదర్శి బత్తిన వెంకటరాముడు, మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు పేర్కొన్నారు. బుధవారంమండల పరిధిలోని రామపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికితిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు.ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాల ద్వారా ఇంటింట సంక్షేమం పల్లెపల్లెలకు ప్రగతి అంధించడం జరిగిందన్నారు. ఏడాది పాలనలో వృద్దులకు పించన్ రూ.4 వేలకు పెంపు, తల్లికివందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇవ్వడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు అంధించడం జరిగిందన్నారు. వీటితో పాటు మెగా డియస్సీ, 2024లో అన్న క్యాంటిన్లు పునరుద్దరణ వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరిగిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం చేసి అండగా నిలవాలని అన్నదాత సుఖీభవ పథకం అమలుకు కసరత్తు కొనసాగుతుందన్నారు. ఆగష్టు 15 నుంచి ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణానికి శ్రీకారం చుదుతున్నారన్నారు. ఏడాది పాలనలో పల్లెకు ప్రగతి ప్రజలకు సంక్షేమం అంధించిన ఘనత సి.ఎం. చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడు చౌదరి, ఎద్దుల దొడ్డి శ్రీనివాసగౌడ్, మాజీ ఎం.పి.పి.లు కొమ్ము వెంకటేష్, చంద్రన్న, భీమలింగయ్య చౌదరి, సీనియర్ మేటి మల్లయ్య, ఫీల్డు అసిస్టెంట్ ఇస్మాయిల్, ఎర్రగుడి శ్రీనివాసులు, మైరాముడు, తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్, బీసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల క్రిష్ణ, హోటల్ మల్లి, జయరాముడు,లక్ష్మన్నస్వామి, కొత్తూరు శివరాముడు, చక్రపాణి, మాజీ సర్పంచ్‌చంద్రన్న, శివ, బుడ్డన్న పాల్గొన్నారు.

## బాబుషూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైకాపా కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు

**– ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షి**



**ఆలూరు రూరల్, జూలై 2, ప్రభాతవార్త:** బాబుషూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైకాపా కార ్యకర్తలకు ఆలూరు ఎంఎల్ఏ బుసినేవిరుపాక్షి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆలూరు ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో వైకాపా కార్యకర్తల మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ బాబుషూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండ వైకాపా కార్యకర్తలు, మాజీ మంత్రులు, జగన్‌మోహన్‌రెడ్డిపై బురదచల్లే కార్యక్రమం తప్ప కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. సర్పంచులు గతంలో జోలెపట్టుకుని జగన్‌మోహన్‌రెడ్డి పంచా యతీరాజ్ నిధులను వాడుకున్నారని జోలెపట్టుకుని భిక్షమెత్తిన అంశాన్ని గుర్తుచేశారు. ఇదే మేజర్ గ్రామపంచాయతీలో టిడిపికి చెందిన సర్పంచ్ ఉండికూడ 20రోజులకు ఒకసారి నీరు, డ్రైనేజి, విద్యుత్ సమస్యలున్నా ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. అలాగే పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్న పవన్‌కళ్యాణ్ ఆరోజు 14వ ఆర్థికసంఘం నిధులు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సొంతానికి వాడుకున్నారని విమర్శలు చేశారన్నారు. 15వ ఆర్థికసంఘం నిధులు విడుదల చేసి ఆరునెలలు అవుతున్నా ఏ ఒక్కరూపాయి కూడ గ్రామపంచాయతీలకు ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. రాబోయే రోజుల్లో మరింతగా పార్టీని బలోపేతం చేయడానికి ప్రతిమండలం, గ్రామం, వీధివీధి పర్యటిస్తానని విరుపాక్షి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల కన్వీనర్ మల్లికార్జున, కోకన్వీనర్ వీరేష్, వైకాపా బిసి జిల్లా ప్రధాన కార్యదరి ్శ భాస్కర్, స్టూడెంట్ విభాగానికి చెందిన రాజు, హరికేర వెంకటేష్, సీనియర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా సమస్యలను పరిష్కరించండి



**హోళగుంద, జూలై 2, ప్రభాతవార్త:** మా సమస్యలను పరిష్కరించాలని వందవాగిలి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బుధవారం తాసిల్దార్ కార్యాలయం ముందు విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి అడంగల్ రావడంలేదని ఎన్నిసార్లు వచ్చి అర్జీలు ఇచ్చిన పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత ఒక నెల కిందట తాసిల్దార్ కార్యాలయం వచ్చి ఈ సమస్యపై తాసిల్దార్ తో మాట్లాడి వెళ్ళమన్నారు అయితే ఇది వరకు కూడా ఈ సమస్య అలాగే ఉందని తాసిల్దార్ ను అడిగితే ఈ సమస్య పై అధికారులకు పంపించినట్లు వాళ్ళు తెలిపారు ఆన్లైన్లో ఆడంగల్ చూపడం లేదని తమకు బ్యాంకులో రుణాలు రిజిస్టర్ కార్యాలయంలో పనుల కోసం వెళ్తే తప్పనిసరిగా అడంగల్ అవసరమన్నారు ఆన్లైన్లో అడంగల్ చూపడం లేదని ఆయా అధికారులు చెప్పడంతో రైతన్నలు వేను తిరుగమని అన్నారు తమ పొలంలో పనులు మానుకొని అధికారుల చుట్టూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామన్నారు ఈ సమస్యను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి త్వరగా తిన పరిష్కరించాలని అధికారులకు రైతన్నలు కోరారు ఈ కార్యక్రమంలో గిరి రెడ్డి సత్యనారాయణ రెడ్డి బొజ్జన్న వీరేంద్ర స్వామి శక్షావలి తిరుమల రామలింగయ్య స్వామి నాగరాజు శంకర్ పాల్గొన్నారు

## వెన్నముక సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి రూ.15వేలు పెన్షన్ అందించాలి



**రుద్రవరం, జూలై 2, ప్రభాతవార్త:** రుద్రవరం డి.కొట్టాల గ్రామానికి చెందిన గుర్రాలనాగరాజు వెన్నముక సమస్యతో బాధపడుతూ తన కు రూ.6వేలు పెన్షన్ ఇస్తున్నారని, దీనిని రూ.15వేలకు పెంచి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ2014లో వెన్నముకకు ఇన్ఫెక్షన్ సోకి టిబి వచ్చిందన్నారు. దీంతో వెన్నుపూసలు దెబ్బతిని కాళ్ల చచ్చుబడ్డాయన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికి నడవలేని స్థితిలోనే ఉన్నానన్నారు. తనకు 2019 నుంచి రూ.6వేలు పెన్షన్ వస్తున్నదన్నారు. సదరన్ క్యాంపులో73శాతం వికలాంగత్వం ఉన్నట్లు ధృవీకరించారన్నారు. అయితే ఇటీవల సదరన్‌క్యాంపులో 63శాతం మాత్రమే చూపించారన్నారు. ఒక చోట 73 ఇచ్చి మరో చోట 63 శాతం ఇస్తే తన పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. తనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉండటంతో కుటుంబపోషణ భారమైందన్నారు. తన లాంటి సమస్య ఉన్న వారు రూ.15వేలు పెన్షన్ తీసుకుంటున్నారన్నారు. తనకు ప్రభుత్వం రూ.15వేలు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని గుర్రాల నాగరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తెలుగుదేశం పార్టితోనే సుపరిపాలన సాధ్యం

**క్రిష్ణగిరి, జూలై2, ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టితోనే సుపరిపాలన సాధ్యమని పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆలం కొండ యస్.కె నబిసాహెబ్ అన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ ఆదేశాల మేరకు బుధవారం మండల పరిదిలోని కోయిలకొండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి.డి.పి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా క్రింద వృద్దులు,వికలాంగులకు రూ4వేలు, వికలాంగులకు 6వేలు, కిడ్నీ తలసేమియా బాదితులకు 10వేలు పూర్తివైకల్యం ఉన్న వారికి 15వేలు,దీపం పథకం,తల్లికి వందనం,అన్న క్యాంటీ న్లు అందజేశారన్నారు. త్వరలోనే రైతన్నలకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంను అమలు పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గురుస్వామి, కస్టర్ ఇన్‌ఛార్జ్ బొంతిరాళ్ల రఫీ, సర్పంచు లక్ష్మీ ఈశ్వరయ్య పాల్గొన్నారు. అలాగే మండలంలోని క్రిష్ణగిరి,చుంచు ఎర్రగుడి, ఎరుకలచెర్వు, ఆగవేళి, పోతుగల్లు తదితర గ్రామాల్లో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మాదపురం ప్రసాద్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో రామకృష్ణాపురం దామోదర్‌నాయుడు, పోతుగల్లు సోమలింగన్నగౌడు, ఎరుకలచెర్వు నరసింహులు, చుంచు ఎర్రగుడి శేఖర్‌గౌడు,ఆగవేళిలో వెంకటేశుగౌడు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సేవల పట్ల హర్షంజిల్లా తెలుగుయువత మాజీ అధ్యక్షులు

**చిప్పగిరి, జులై, 02, ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లాలో ప్యాక్షన్ మండలమైన చిప్పగిరి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సేవల పట్ల టిడిపి జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు నేమకల్లు మేకల రవి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై ఏపీ శ్రీనివాసులను కలిసి శాలువా పూలదండలతో ఘనంగా రవి యాదవ్ సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో ఆలూరు నియోజకవర్గం లోని చిప్పగిరి మండలంలో పోలీస్ సేవలు శభాష్ అనే ప్రజలు రోజురోజుకు పోలీసులపై మరింత విశ్వాసం నమ్మకం పెరిగే విధంగా విధులు నిర్వహించడం పై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐ సేవల కు ప్రశంసలు తెలియజేస్తూ, మునుముందుకు ఇలాంటి సేవలను మండలంలో ప్రజలకు చేసి శాంతి భద్రతల విషయంలో తీసుకుంటున్న చర్యలపై ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు కూడా ఎస్సై వివరించారు. ఇలాగే ప్రజల కోసం పనిచేసే అధికారులు ఈ కాలంలో అరుదని, ప్రజలు ఎస్ఐ సేవలతో ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారు అన్నారు. గ్రామాల్లో అల్లర్లు గొడవలు తగ్గి రోజురోజుకు ఎవరి పనుల్లో వాళ్ళు నిమగ్నమయ్యారన్నారు. ఇలాంటి అధికారులు ఉండడం వల్ల నేరాలు తగ్గి, జనజీవనానికి ప్రశాంతత ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున, ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ తరఫున చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మేకల రవి యాదవ్ పత్రికా విలేకరులకు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, కిరణ్, వెంగయ్య, ముద్దప్ప వలి, పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**: చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు**

**చిప్పగిరి, జూలై, 02, ప్రభాతవార్త:**



వాహనదారులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్ర మైన చిప్పగిరి బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలిలో పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు మాట్లాడుతూ, వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఎలిమెంట్ కచ్చితంగా ఉండాలన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాల్లో పరిమితికి మించి వెళ్లకూడదని తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రభుత్వ పాఠశాలలో, కాలేజీలు వదిలినప్పుడు, అతివేగముతో, ముగ్గురు చొప్పున నడుపుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలన్నారు. కానిస్టేబుల్ రామోజీ, శంకర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పరిష్కారమే గ్రామ సభ

**హోళగుంద జూలై, 02, ప్రభాతవార్త:**



గ్రామ అభివృద్ధి పరిష్కారమే గ్రామ సభ అని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ పిఓపిఆర్డి చక్రవర్తిలు అన్నారు. బుధవారం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ గ్రామసభ కి కొంతమంది అధికారులు డుమ్మ కొట్టగా మరికొందరు హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలోని దాదాపుగా ఐదో ఆర్జీలు వచ్చాయన్నారు. ఆర్జీలను పరిశీలించి త్వరగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. గ్రామంలోని కొన్ని వార్డులో డ్రైనేజీ కోసం అర్జీలు వచ్చాయన్నారు గ్రామంలోని సమస్యలు త్రాగునీరు డ్రైనేజీ సమస్య వీధిలైట్లు సిసి రోడ్డు పైప్లైన్ లీకేజీ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు గతంలో కొన్ని వార్డులకు వారం ఒక సారి కొళాయినీరు వచ్చేయన్నారు. నూతనంగా పైప్లైన్ చేపట్టడం ద్వారా కొన్ని వార్డులకు పుష్కలంగా అందుతున్నాయన్నారు. గ్రామంలో ఎవరు కూడా ఆర్ఎంపీ డాక్టర్ వద్ద వైద్యం చేసుకోరాదని వైద్య అధికారి సిహెచ్ఓ చంద్రశేఖర్ అన్నారు. తదితర రోగాలు నుండి బాధపడేవారు పీహెచ్సీ కొచ్చి వైద్యులతో కలిసి వైద్యుల సలహా సూచనల మేరకు వైద్యం చేసుకోవాలనిలన్నారు. వైస్ ఎంపీపీ భర్త అనుమప్ప సర్పంచ్ తనయుడు పంపావతి వార్డ్ మెంబర్ సుభాన్ హమీద్ చిన్ని మల్లయ్య శంకరప్ప లింగమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ వెల్ఫేస్టెంట్ శంకర్ నాయక్ మహబూబ్ బాషా హరీష్ సర్వేరి శ్రీనివాసులు మహిళా పోలీసు భారతి అగ్రికల్చర్ వి ఏఏ మణి శ్రీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మీ దుర్గ లక్ష్మన్న డిజిటల్ అసిస్టెంట్ పవిత్ర అంగన్వాడి కార్య కర్తలు మహిళా పోలీసులు గ్రామస్తులు పెద్ద తిప్పయ్య అస్లాం నాగేశ్వరరావు జక్రియ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గోనెగండ్ల, జూలై, 2, ప్రభాతవార్త :**



ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ అన్నారు.పుట్టపాశం గ్రామంలో ప్రజలతో పోలీసు,పట్టాలు,కోర్టు న్యాయం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఐ మాట్లాడుతూ గ్రామాలలో కొంత మంది ఘర్షణలు లేపేందుకు చూస్తేంటారు వారి మాటలు నమ్మరాదన్నారు.గ్రామాలాలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతూ ఉంటే వాటిని మాదృష్టి తీసుకురావాలన్ని గ్రామాలస్థులకు సూచించారు.ఇచ్చిన వారి పేర్లు అడ్రస్ గోప్యంగా ఉంచుతామన్నారు.ద్విచక్రవాహనాలలో ప్రయాణించే సమయంలో తప్పక రోడ్డు జాగ్రత్తలను పాటించాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.ఇటీవల సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని వాటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగులవరంలో 16 క్వార్టరు బాటిళ్లు స్వాధీనం

**రుద్రవరం, జూలై 2, ప్రభాతవార్త:**



మండలంలోని ఆర్.నాగులవరం గ్రామంలో దూదేకుల దస్తగిరి అనే వ్యక్తి ఇంటి ముందు బెల్టుషాపు నిర్వహిస్తుండగా బుధవారం అదుపులోనికి తీసుకున్నామన్నారు. అతని వద్ద నుంచి 16క్వార్టరు బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు.

## శ్రీశైలంలో ఉచిత యోగా శిక్షణ

**శ్రీశైలంప్రాజెక్టు, జులై02, ప్రభాతవార్త:**



శ్రీశైలక్షేత్రంలో చంద్రవతి కల్యాణ మండపంలో వారంలో రెండురోజులపాటు ప్రతీ మంగళ, బుదువారాలలో ఉచితంగా ఈ యోగాశిక్షణా సిబ్బంది, స్థానికులు మరియు యాత్రికుల సౌకర్యార్థం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈఓ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. మన రాష్ట్రంతో పాటు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో యెగా శిక్షణను ఇచ్చిన ప్రముఖ యోగా గురువు యోగాచార్య శ్రీగంధవళ్ళ బాలసుబ్రహ్మణం, ఒంగోలు వారు ఈ శిక్షణను ఇవ్వడం జరుగుతోందన్నారు. యోగా గురువు ఆయా అంశాలను వివరిస్తూ ముందుగా సూక్ష్మ వ్యాయామాన్ని చేయించారు. తరువాత భద్రాసనం, వజ్రాసనం, ఉష్ట్రాసనం, మొదలైన ఆసనాలు వేయించబడ్డాయని వివరించారు. శిక్షణ కార్యక్రమానికి 220 మంది హాజరైనట్లు పేర్కన్నారు.

## ఎంఎల్ఏను మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయశాఖ ఎడిఎ

**ఆలూరు రూరల్, జూలై 2, ప్రభాతవార్త:**



ఆలూరు ఎంఎల్ఏ బుసినెవిరుపాక్షిని బుధవారం ఆలూరు వ్యవసాయశాఖ సహాయసంచాలకులు స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బందిలేకుండ రైతుభరోసా కేంద్రంలోనే రైతులకు అవసరమైన వాటిని అందించారన్నారు. ప్రస్తుతం అదే పద్దతిలో రైతులకు ఇబ్బందిలేకుండ సరైన పద్దతిలో అందించాలని ఎంఎల్ఏ సూచించారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన టీడీపీ ఇన్‌చార్జి

**ఆలూరు, జూలై02, ప్రభాతవార్త;**



బాధితా కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది పాలనలోనే ప్రజాదరణ పొందిందన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.5,34,211 చెక్కులను ఆయా మండలాలకు చెందిన ఎనిమిది మంది బాధితులకు అందించినట్లు తెలిపారు. హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు విడుదలయ్యేలా కృషి చేస్తానన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ ఆర్‌టీఐ వింగ్ జిల్లా ఉపాధ్యక్షులుగా కొట్టాల రాజు

**ఆలూరు, జూలై02, ప్రభాతవార్త;**



వైఎస్సార్సీపీ ఆర్‌టీఐ వింగ్ జిల్లా ఉపాధ్యక్షులుగా కొట్టాల రాజును నియమిస్తూ వైసీపీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. విలేకరిగా పనిచేసిన అనుభవంతో పార్టీలో ఆయన సేవలను గుర్తించిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి జిల్లాస్థాయిలో అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆర్‌టీఐ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కొట్టాల రాజు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఆర్‌టీఐ యాక్ట్ ద్వారా వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాని తెలిపారు. తనకు అవకాశం కల్పించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, జిల్దా అధ్యక్షులు ఎస్.వి.మోహన్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## దళితుల స్మశానవాటికను అమ్మినా, కొన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పాములపాడు రూరల్, జూలై 2, ప్రభాతవార్త:**



పాములపాడు మండలం ఎర్రగూడూరు గ్రామం దళితుల స్మశాన వాటికను అమ్మినవారిపై, కొన్నవారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగరాజు తహశీల్దార్ సుభద్రమ్మను కోరారు. బుధవారం ఎర్రగూడూరు గ్రామ దళితులతో కలిసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎర్రగూడూరు గ్రామంలో నివసిస్తున్న దళితులు మాల, మాదిగ కులాలకు చెందిన వారు దాదాపు 100 సంవత ్సరాల నుండి నేటి వరకు సర్వేనం.601/బి, 602 సర్వేనంబర్లలో దళితులు సాంప్రదాయ ప్రకారం చనిపోయిన వారిని స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. కానీ కొంత మంది దళిత స్మశాన వాటికల్లో ఇల్లు నిర్మించుకొని స్మశాన వాటికను అక్రమిస్తున్నారని దీని వెనక కొంతమంది రాజకీయ నాయకులు అండదండలు చూసుకొని స్మశానవాటిక స్థలాలను అమ్మకాలు చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు తహశీల్దార్‌ను కోరారు. ఎర్రగూడూరు గ్రామానికిచెందిన దళితులు, పుల్లయ ్య, సుబ్బరాయుడు, రాజన్న, పుల్లయ్య, చిన్నయ్య, పెద్ద వెంకటేశ్వర్లు, యేసన ్న, విశ్వనాథ్, స్వాములు, ఆశోక్, సుధాకర్ పాల్గొన్నారు.

## గ్రంధాలయ స్థలంలో అక్రమ కట్టడాలను నిలిపి వేసిన పోలీసులు

**నందికొట్కూరు, జూలై 2, ప్రభాతవార్త:**



పట్టణంలోని గ్రంధాలయానికి చెందిన స్థలంలో అక్రమ కట్టడాలను గ్రంధాలయాధికారి ఎం.మురిళీధర్ ఫిర్యాదు మేరకు పోలీసులు నిర్మాణపు పనులను నిలిపి వేశారు. గత కొనేళ్ళ క్రితం దాతలు ఇచ్చిన 0.45 సెంట్ల భూమిలో గ్రామ ప్రజల కోసం గ్రంధాలయం నిర్మించారు. మిగిలిన స్థలాన్ని కొంత మంది ఆక్రమించడంతో గ్రంధాలయాధికారులు కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు సైతం అది గ్రంధాలయానికి చెందుతుందని తీర్పు ఇచ్చినట్లుగా తెలిసింది. అయిన ఇటీవలే ఆక్రమణ దారులుగా బావిస్తున్న వారు నూతనంగా నిర్మాణాలు చేపట్టడంతో స్తానిక గ్రంధలయాధికారి తమ జిల్లా ఉన్నతాధికారులకు, ఆత్మకూరు డియస్పీ, స్తానిక పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు బుధవారం పనులను నిలిపివేయాలని పోలీసులు తెలిపారు.దాదాపు 90ఏళ్ళుగా ఉన్న గ్రంధాలయం ఇటీవలే శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రస్తుతం అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. నూతన గ్రంధాలయాన్ని నిర్మించాలని, ఆక్రమణకు గురైన స్థలాన్ని కాపాడాలని పట్టణ ప్రజలు, గ్రంధాలయ పాఠకులు, గ్రంధాలయ శ్రేయోభిలాసులు,ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంధ సంస్థల వారు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని పోయిన అధికారులు కాని పాలకులు కాని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ నడిబొడ్డున 50వేలు జనాభా కలిగిన కోట్ల విలువ చేసే గ్రంధాలయ భూమి ఆక్రమణలకు గురి అయిన రక్షించే నాధుడే లేరా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. కావున ఇప్పటికైన సంభంధిత జిల్లా అధికారులు, పాలకులు స్పంధించి గ్రంధాలయ సొంత స్థలంలో నూతన భవన నిర్మాణపు పనులు చేపట్టాలని లేని పక్షంలో పట్టణ ప్రజల సహాకారంతో ఆంధోళనా కార్యక్రమాలు చేపడుతామని గ్రంధాలయ పాఠకులు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలలపై తీసుకుంటున్న ఏకపక్ష చర్యలపై రాష్ట్రవ్యాప్త నిరసన

**కర్నూలు విద్య, జూలై 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల తరుపున, ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు పునరుద్దరణను 8 సంవత ్సరాల నుండి 10 సంవత ్సరాలకు పొడిగించినందుకు మరియు ప్రతిభా అవార్డులలో మా విదా ్యర్థులను కూడ చేర్చినందుకు తల్లికి వందనం పథకం మా తల్లిదండ్రులకు కూడ ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. అయితే కొంత మంది అధికారులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై అతిగా స్పందించడం మరియు పాఠశాలలపై మూడు మెన్ కమిటీలు, తనిఖీలను అమలుచేయడం చాల దురదృష్టకరం. కొన్ని ఏక పక్ష వార్తలు లేదా కొంత మంది వ్యక్తుల లేఖలు లేదా తప్పుడు ఫిర్యాదుల అధారంగా ఎప్పటికప్పుడు నోటీసులను జారీచేయడం వాటిని వెంటనే అమలు చేయమనడం, కొంత మంది ఫీల్డ్ అధికారుల నుండి అగౌరవమైన సందేశాలు మరియు హెచ్చరికలు వంటి చర్యలు ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలతో తీవ్ర వేదనను కలిగిస్తున్నాయి. వారి పాలనకు అంతరాయం కలిగిస్తున్నాయి. తద్వారా వారి సిబ్బంది మరియు విద్యార్థులను కలవరపెడుతున్నాయి. కొంత మంది అధికారులు తీసుకున్న అన్యాయమైన మరియు ఏకపక్ష నిర్ణయాలు ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలను ఆర్టీఈ 12.1.సి ధరఖాస్తు దారులను తగిన ధృవీకరణ లేకుండా చేర్చుకోవాలని బలవంతం చేయడం పాఠశాలలను షోకాజ్ నోటీసులతో వేదించడం, గుర్తింపును రద్దుచేస్తామని బెదిరించడం వంటిచర్యలకు ప్రతిస్పందనగా రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో గురువారం 03-07-2025 మూసివేయబడతాయన్నారు. ప్రభుత ్వం మా వేదన అర్థం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని మరియు మా హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నియమాలను సరిగా పరిశీలించకుండా ఎటువంటి నోటీసులు, చర్యలకు ఉపక్రమించరాదని అధికారులను అభ్యర్తిస్తున్నాం. రాష్ట్రంపై ఎటువంటి ఆర్థికభారం లేకుండా ఆంధ్రప్రదేశ్‌లోని 55 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులకు సేవలు అందిస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 85 శాతం స్కూల్స్, ప్రభుత్వం చేసే ఖర్చుల్లో (పిల్లవాడికి సంవత ్సరానికి రూ.90) మూడవ వంతు కన్నా తక్కువ ఫీజులకే నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు మేం గర్విస్తున్నాం. ప్రైవేట్ పాఠశాలల నిర్వహణకు ఏదైనా అంతరాయం ఏర ్పడితే అది 10 వేల మంది యాజమాన్యాలను ప్రభావితం చేయడమే కాకుండా దాదాపు 3 లక్షల మంది సిబ్బందిని మరియు 40 లక్షల మంది విద్యార్థులను కూడ ప్రభావితం చేస్తుంది. కావునా ఇటువంటి ఏకపక్ష చర్యలను అమలు చేసేవారిదే దీనికి పూర్తి బాధ్యత.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



**కొత్తపల్లె, జూలై 2, ప్రభాతవార్త:** సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని నందికొట్కూరు నియోజకవర్గం శాసన సభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం ఆయన మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి వీరాపురం గ్రామానికి నల్లల శివ చక్రదర్‌కు రూ.2,00,500లు, గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన బోయ దర్గయ్యకు రూ.2,01,219, గోకవరం గ్రామానికి చెందిన ఆకుల శివప్రసాద్‌కు రూ.40 వేలు, మాదుగుల గ్రామానికి చెందిన బోయ పెద్ద మద్దిలేటికి రూ.40,437లు చెక్కులను ఎమె ్మల్యే జయసూర్య అందజేశారు. ఈకార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాద్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ లింగసా ్వమి గౌడ్ పాల్గొనా ్నరు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే

**పత్తికొండ, జూలై 2, ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని పులికొండ గ్రామంలో పాల్గొన్నానరు. ముందుగా శ్రీశ్రీ రంగనాథస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక చేసి వేద పండితుల ఆశీర్వాదాలుతతీసుకున్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ చంద్రబాబు అంధించిన తల్లికివందనం, దీపం పథకం, యువతకుఉ ఉపాధ్యా పోష్టులు, ఎన్.టి.ఆర్.భరోసా పెన్సన్లుల, పథకాలను ప్రజలకు వివరిస్తూ మీకు సక్రమంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే వాటిని వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : కర్నూలు
రికవరీ సెక్షన్, టి జె షాపింగ్ మాల్, ఎస్ వి కాంప్లెక్స్ ఎదురుగా, కర్నూలు. ఫోన్ : 08518-289282/279/278/292

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
శ్రీమతి షేక్ సుల్తానా బేగం, భర్త: ఎస్. అల్తాఫ్ భాషా, హెచ్.నెం.2-452-బి, ముల్లపేట, నంద్యాల, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్-518501 (ఋణగ్రహీత).
డియర్ సర్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).
కెనరా బ్యాంక్, నంద్యాల-1 బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును). సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.
లోను అకౌంట్ ఋణగ్రహీత: శ్రీమతి షేక్ సుల్తానా బేగం, భర్త: ఎస్. అల్తాఫ్ భాషా వారిని బకాయి రూ. 22,35,463.88 (అక్షరాల ఇరవై రెండు లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల అరవై మూడు రూపాయలు మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 22.04.2025 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.25.06.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & ది హాన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.28.06.2025న ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.30.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 22,68,497.97 (అక్షరాల ఇరవై రెండు లక్షల అరవై ఎనిమిది వేల నాలుగు వందల తొంభై ఏడు రూపాయలు మరియు తొంభై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తేది: 01.07.2025, ప్రదేశం : కర్నూలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# సుపరిపాలనలో తొలి అడుగు..!

**: ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే 80 హామీలను నేరవెర్చాం : మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల జులై 2, ప్రభాతవార్త ప్రతినిధి :**

నారా చంద్రబాబునాయుడు మరియు విద్య మరియు ఐటీ మంత్రి నారా లోకేష్ ,ఆదేశాల మేరకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల 24 వ వార్డు టిడిపి ఇంచార్జ్ సాయిరామ్ రాయల్ , జ్యోతి రాయల్ గార్లు సాయిబాబా నగర్ నందు ఏర్పాటుచేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు . ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని మై టిడిపి యాప్ లో స్వయంగా వారి సమస్యలను నమోదు చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు . తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటబీమా, ఉచిత బోర్‌వెల్లు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, శిబిరిల్లో మెరుగైన సేవలు విద్యార్థులకు తల్లికి వందనం , స్కూళ్ల ఆధునికీకరణ, మహిళలకు డ్వాక్రా బలోపేతం, ఉచిత రేషన్, మహిళా భద్రత, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు . రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు . సంవత్సరాల కాలంలో నంద్యాలలో నియోజకవర్గంలో రోడ్లు , కాలువలు , మంచినీటి వసతి లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేశామన్నారు . రానున్న నాలుగు సంవత్సరాల్లో భారీగా నిధులు తెచ్చే విధంగా ప్రణాళికా బద్ధంగా పని చేస్తున్నామన్నారు . ఇది మొదటి అడుగు మాత్రమేనని రాబోయే నాలుగేళ్లు అభివృద్ధి పథంలో తిరుగులేని ప్రయాణం చేస్తామని తెలిపారు . ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఇంటికీ అభివృద్ధే గమ్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శివశంకర్ యాదవ్



,మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , అజ్మీర్ , స్వామి నాయక్ , మంజుల సుబ్బరాయుడు , శ్రీదేవి , నాగార్జున , తోట చిన్న సుబ్బయ్య , జయ ప్రకాష్ , బ్యాంకు తిమ్మయ్య , జనార్ధన్ గౌడ్ , సుంకన్న , లాయర్ బాబు , కోమలి మధు , నాగరత్నమ్మ , విజయ గౌరీ , భారతి , జ్యోష్న ,రవికుమార్, బూతు ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్, కరిష్మా భాను, కృష్ణవేణి, జయలక్ష్మి, అరుణ్ రషీద్, పాములేటి, రాధిక, పయలాల మధు, ఆటో మా భాష, ఉప్పరి పేట మా భాష, షేక్ కరీ మొగల్ కమాన్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యానవనాల అభివృద్ధికి చర్యలు..

**బుధవారపేట పార్కు ప్రారంభోత్సవంలో టీజీ భరత్**



**కర్నూలు జులై 2, ప్రభాతవార్త :** బుధవారం నగరంలోని ఉద్యానవనాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టికి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం 16వ వార్డు బుధవారపేటలోని శ్రీ దామోదరం సంజీవయ్య మైదానంలో నడకబాట, ఓపెన్ జిమ్, కిడ్స్ ప్లే ఎక్యూప్‌మెంట్స్, పచ్చదనం, సుందరీకరణ పనులను మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బుధవారపేట ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ సేద తీరేందుకు ఒక్క అహ్లాదకరమైన ప్రదేశం లేదని, దీనిని దృష్టిలో ఉంచుకుని చేపల గుంత మైదానంలో రూ.31.4 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. నగర పరిధిలో అన్ని పార్కుల అభివృద్ధి కృషి చేస్తామని, ప్రాధాన్యత క్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. నగర పరిధిలో పచ్చదనం పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, ఈ వర్షాకాలం లో 4,800 మొక్కలు కార్పొరేషన్ ద్వారా నాటించినట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ యస్.శివమ్మ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.



# గూడూరులో ఇంటింటికీ.. టీడీపీ

**– పర్యటనలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కెడిసిసి చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి**





**గూడూరు,జులై 2, ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనల్లో సాధించిన ప్రగతి, ప్రజలకందించిన సంక్షేమ పథకాల అమలు గురించి నేరుగా ప్రజల దగ్గరకే వెళ్లి వివరించేందుకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి,కెడిసిసీ జిల్లా చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డిలు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని నాగలాపురం గ్రామంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,గూడూరు పట్టణంలో డి.విష్ణువర్ధన్‌రెడ్డిలు కూటమి పాలనపై పర్యటించారు. ఈ సందర్భంగా నేతలు ప్రజలతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో తమ నేత ప్రజలకిచ్చిన హామీలన్నీ పరిష్కరిస్తున్నారన్నారు. భారత దేశంలో ఎక్కడా కూడా ప్రతి నెల పేదలకు ఇచ్చే 4వేలు,వికలాంగులకు ఆరు వేల రూపాయలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే పెంచిన ఫించన్లతో పేదల జీవితాలల్లో కూటమి ప్రభుత్వం వెలుగు నింపిందని గుర్తు చేశారు. ఇంకా త్వరలో రైతులకు సుఖీభవ,ఉచిత బస్సు ప్రయాణాలను కల్పించేందుకు సర్వం సిద్ధం చేస్తుందన్నారు. గూడూరులో ఎవైనా సమస్యలుంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో కౌన్సిలర్లు బుడ్డంగిలి రేమట సురేష్,టీడీపీ నాయకులు సృజన,రేమట వెంకటేశ్వర్లు,పౌలు,కూరగాయాల చాంద్,ఇస్సాకు,టీడీపీ మండల కన్వీనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన రుద్రవరం ఎస్ఐ రఫీ

**ఆళ్లగడ్డ, జులై 2, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం మండలంకు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ రఫీ మంగళవారం ఆళ్లగడ్డ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియను మర్యాదపూర్వకంగా కలిసి పుష ్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూతనంగా నియమితులైన ఎస్ఐ మహమ్మద్ రఫీకి అభినందనలు తెలిపి ప్రజలందరికి అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని అలాగే అసాంఘీక కార్యకలాపాలు చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

## వైకాపా నేత మృతికి రామిరెడ్డి సంతాపం



**నంద్యాల, జులై 2, ప్రభాతవార్త ప్రతినిధి**

కోవెలకుంట్ల మండలం బిజినివేముల గ్రామ వైకాపా నాయకులు తిమ్మారెడ్డిగారి నారపరెడ్డి(85) బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంఎల్ఏ కాటసానిరామిరెడ్డి గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## ప్రభుత్వం ఏర్పడిన యేడాదిలోనే 80 శాతం హామీలు అమలు

**– కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి సాధ్యం**
**– చెట్నిహళ్లి గ్రామం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**
**– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం, జులై02, ప్రభాతవార్త;**

కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వం ఏర్పడిన యేడాదిలోనే 80 శాతం హామీలను అమలు చేశారని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని చెట్నిహళ్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ప్రతిఒక్కరికీ పథకాలు అందుతున్నాయా లేదా, ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.13 వేలు చొప్పున, ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి అందుతాయని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారుల దరికి చేర్చడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, చావిడి వెంకటేష్, మల్లేష్, నాగేష్, మాలపల్లి లక్ష్మన్న, శివ, చిదానంద, టీడీపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తే సమాజం ప్రగతిని సాధిస్తుంది

**: శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి**

**నంద్యాల జులై 2, ప్రభాతవార్త ప్రతినిధి:**

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తే కుటుంబం తద్వారా సమాజం ప్రగతిని సాధిస్తుందని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయ ఆవరణంలో 148 మంది మహిళలకు 23లక్షల 80వేల రూపాయల విలువగల రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శిల్పా మహిళా బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, శిల్పా సేవ సమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, మహిళలు పాల్గొన్నారు. ఈ




సందర్భంగా నాగినిరవిసింగారెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావించి గత 15 సంవత్సరాల నుండి శిల్పా సేవాసమితి ద్వార అనేక కార్యక్రమాలను నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజకీయంగా మూడు సార్లు ఓటమిని చవిచూసినా సేవాకార్యక్రమాల నిర్వహణలో ఎక్కడా ఒక్క అడుగు కూడా వెనుకకు వేయకుండా ప్రజలకు సేవలందిస్తున్నామని తెలిపారు. కేవలం మంచి చేయడమే శిల్పా కుటుంబానికి తెలుసని, నంద్యాల ప్రజల అభివృద్ధి కోసం తమ సేవలను కొనసాగిస్తున్నామన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు సకాలంలో రుణాలను చెల్లించి మరికొందరికి సహకారంగా ఉండాలని కోరారు. ప్రజలకు ఇవ్వడమే కాని వారి నుండి ఎటువంటిది ఆశించలేదన్నారు. భవిషత్తులో మరిన్ని అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చేపడతామని అన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్ , వాట్సప్ సేవలపై అవగాహన..

**కర్నూలు జులై 2 ప్రభాతవార్త ప్రతినిధి :**

మహిళల భద్రత కోసం ... శక్తి యాప్, శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసిన స్పందించేలా శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థినిలకు , మహిళలకు వాటి సేవలను వివరిస్తున్నారని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు బుధవారం తెలిపారు. జిల్లాలోని పలు పాఠశాలలు , కళాశాలల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడీ కేంద్రాలు ఇతర రద్దీ ప్రదేశాలలో, శక్తి యాప్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112 మరియు ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు



చేయవచ్చు అని తెలిపారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ పని చేస్తుందని ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. "శక్తి" వాట్సప్ నెంబర్... 7993485111.మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవడంతో పాటు "శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు. మహిళలు శక్తి వాట్సప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.డయల్ 112, 181, 1098, 1930 నెంబర్ల యొక్క ఉపయోగాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, బాల్య వివాహాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు.

# రాష్ట్ర అభివృద్ధి బాబుతోనే సాధ్యం.

**ఆదోని రూరల్ జులై 2 ప్రభాతవార్త :**

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు అన్నారు మంగళవారం ఆదోని మండల పరిధిలోని దుబ్బనకల్ గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు ఆదోని నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే టిడిపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలనలోతొలి అడుగు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దడమే చంద్రబాబు నాయుడు ధ్యేయం. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిసంక్షేమంపై సుపరిపాలన



గురించి కరపత్రాలు పంచుతూ, ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. స్థానిక ప్రజలు సైతం గత వైసిపి జగన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాల అమలులో వివక్షతకు గురైయ్యామని, కానీ చంద్రబాబు నాయుడు పాలనలో సంక్షేమ పథకాలు ఎటువంటి వివక్షత లేకుండా ప్రజలందరికీ పెద్ద ఎత్తున సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయని కొనియాడారు. చంద్రన్న పాలనలో తామంతా సంతోషంగా జీవిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు.. అంతేకాకుండా ఆదోని నియోజకవర్గ లో కూడా గత 5 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చెందుతున్న విధానాన్ని, కూటమి ప్రభుత్వా మార్క్ అభివృద్ధి ప్రజలకు సుస్పష్టంగా తెలుస్తోందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప.తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ. టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బసవరాజ్ ,,భూపాల్ చౌదరి రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి , ఫక్రుద్దీన్, దిబ్బనకల్ సర్పంచ్ లక్ష్మన్న ఆరెకల్ రామకృష్ణ,అన్వాల్ భాష,బాబు నాయుడు,బుద్ధారెడ్డి,రామచంద్ర, ఓలమన్న తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, క్లస్టర్ బూత్ యూనిట్ ఇన్చార్జిలు పార్టీలో అన్ని, అనుబంధ సంఘాల నేతలు, అభిమానులు దిబ్బనకల్ గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు..

# ఇందిరేశ్వరం గ్రామంలో ఇంటింటికి ఎన్‌డిఏ ప్రభుత్వ సంక్షేమం

**: సుపరిపాలన తొలిఅడుగుతో ప్రజా అభిమానం**
**: గజమాలతో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఆహ్వానం పలికిన గ్రామ ప్రజలు**

**ఆత్మకూరు,జులై02,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బుదవారం మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు విరవించేందుకు ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం పాలనపై ప్రజా అభిమానం తెలుసుకునే విదంగా శ్రీకారం చుట్టారు. ముందుగా టిడిపి గ్రామ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జి వెంకట్రావు, మండల ప్రధాన కార్యదర్శి నబిరసూల్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తిరుపమయ్య, మండల అధ్యక్షుడు రవీంద్రబాబు ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి గ్రామ ప్రజల మధ్యలో ఆహ్వానం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో ప్రజా అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకరాలు అందించి గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్‌డిఏ ప్రభుత్వం పాటు పడుతుందని కొనియడారు. ప్రతి కుటుంబంలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందిన వారితో స్వయంగా వెళ్లి ప్రజలతో ఆపాయంగా ముచ్చటించారు. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలతో పాటు నిరుపేదలకు సొంతింటి కళ,



వికలాంగులకు, వృద్దులకు, ఫించన్ పథకంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ది చేసే దిశగా ఎన్‌డిఏ ప్రభుత్వంలో రాష్ట్రంలో ముందుకు వెళ్తొందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల సహకారంతో నియోజకవర్గం అన్ని విదాల అభివృద్ది చేసేందుకు ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రతి పేదకుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమన్నారు. నెల రోజుల పాటు జరిగే సుపరిపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన రావడం హర్షించదగ విషయమని కొనియడారు. గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించే విదంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తొందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రీరాములు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న ఉచిత స్పర్శదర్శనంకు విశేష స్పందన



**శ్రీశైలంప్రాజెక్టు, జులై02, ప్రబాతవార్త :**

శ్రీశైల మల్లన్న ఉచిత స్పర్శదర్శనంకు భక్తుల నుండి విశేష స్పందన లబించింది. రెండవరోజైన బుదువారంనాడు ఉచిత క్యూలైన్ల వద్దకు బారిగా భక్తులు చేరుకున్నారు. క్యూలైన్లలో పిల్లలు, వృద్దులు, మహిళలు ఉచిత స్పర్శదర్శనంకు వెళ్లే క్రమంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒకసారిగా భక్తులను లోపలికి అనుమతించే క్రమంలో తోపులాట రద్దిని తలపించింది. కొందరు భక్తులు పరుగులు తీసారు. ఉచిత స్పర్శదర్శనం అని దేవస్థానం ప్రకటించడంతో పేదవారె కాకుండా టికెట్లు కొని స్తోమత ఉన్నావారు కూడా క్యూలైన్లలో వెచిఉండి దర్శనంకు వెళ్లే ప్రయత్నం చేయడం జరిగింది. ఉచిత క్యూలైన్ల నుండి స్పర్శదర్శనంకు భక్తులను పంపిచే విషయం దేవస్థానం అధికారులు సరియైన అలోచనలు చేసి ఉండింటే బాగుండు అన్న విమర్శలు కూడా లేకపోలేదు. లోపలికి వేళ్లేటప్పుడు భక్తులు ఇబ్బందులు పడకుండా, తోపులాట లేకుండా, సజావుగా వెళ్లేటట్లు చేసి ఉంటే బాగుండు అన్న విమర్శలు భక్తుల నుండి లేకపోలేదు. భక్తులను లోపలికి అనుమతించే క్రమంలో దేవస్థానం అదికారులు, పోలీస్‌శాఖ ఇబ్బందులు లేకుండా సరిచూడగలిగారు. ఉచిత స్పర్శదర్శనంకు భక్తులు లోపలికి అనుమతించే విషయంపై మరికొన్ని జాగ్రత్తలు దేవస్థానం తీసుకుంటే బాగుటుంది.

## మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు



**శ్రీశైలంప్రాజెక్టు, జులై02, ప్రభాతవార్త**

శ్రీశైలం మల్లన్నను దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం నుండి మాజీ కేంద్ర మంత్రి సర్వేసత్యనారాయణ, ఉమ్మడి రాష్ట్రాల మార్కెట్ చైర్మన్, ఐటి డైరక్టర్ ముప్పిడి గోపాల్‌లు బుదువారంనాడు ఆలయం వద్దకు చేరుకోవడం జరిగింది. తదుపరి వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయదేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## పెద్దస్వామి మృతికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంతాపం



**బనగానపల్లె, జులై 2, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలం చిన్నరాజుపాలెం తాండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పెద్దస్వామి నాయక్ (92) బుధవారం మృతి చెందడం జరిగింది. బనగానపల్లె మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ భర్త వైయస్‌ఆర్‌పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగ కార్యదర్శి ఈశ్వర్‌నాయక్ తండ్రి మాజీ ఎంపీటీసీ పెద్దస్వామి నాయక్ మృతిచెందిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలుసుకొని వారి స్వగ్రామానికి వెళ్లి మృతదేహానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పసుపల గ్రామ సర్పంచ్ మోహన్‌బాబు, బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి, వైసీపీ నాయకులు డి పాపన్న, కోడూరు రామచంద్రారెడ్డి, శంకర్ నాయక్, గోవింద్ నాయక్, సుబ్బ నాయక్, నందు నాయక్ గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యుల సేవలు మరువలేనివి

**– ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్**

**ఆదోనిలీగల్, జులై02, ప్రభాతవార్త;**



వైద్య వృత్తి పవిత్రమైనదని, వైద్యుల సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ డాక్టర్ ఎ.మధుసూదన్ పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని మెట్రో ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. వైద్యులు వారి యొక్క సమస్యలను ఎమ్మెల్సీకి వివరించారు. గత పది రోజులుగా జరిగిన వైద్యుల ఆట పాటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేవుడికి ఇచ్చే గౌరవాన్ని వైద్యులకు ప్రజలకు ఇస్తారన్నారు. ఆపద సమయాల్లో ఉన్న రగులకు ఉచితంగా వైద్యులు వైద్యం అందించాలని ఆయన కోరారు. ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ఆదోని బ్రాంచి ప్రెసిడెంట్ కృష్ణమర్తి, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ శ్రీనివాస్, సెక్రటరీ మధుసూదన్, ట్రెజరర్ డాక్టర్ ఆదిత్యకుమార్, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ హరీష్‌లు, సీనియర్, జూనియర్ వైద్యులు, మహిళా వైద్యులు పాల్గొన్నారు